క్లుప్తంగా

న్యాయం చేయాలని వినూత్న నిరసన



భూపాలపల్లి అర్బన్: కొనుగోలు చేసిన ఇంటిని ఇవ్వకుండా యజమాని ఇబ్బందులకు గురిచేస్తున్నాడని పోలీసులు పట్టించుకోవడం లేదని తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణానికి చెందిన వ్యాపారి కట్కూరి రాజనర్సు జిల్లా కేంద్రంలో బుధవారం అంబేడ్కర్ సెంటర్‌లో తల కిందికి పెట్టి కాళ్లుపైకి ఎత్తి నిరసన చేశారు. పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీలో మిట్టపల్లి కుమారస్వామికి చెందిన ఇంటిని 2021 సంవత్సరంలో కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపాడు. నాటి నుంచి ఆ ఇంటి యజమాని ఇల్లు ఖాళీ చేయడం లేదని పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. నా పైనే ఎస్సీ., ఎస్టీ కేసులు పెట్టిస్తామని భయబ్రాంతులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. అధికారులు స్పందించి తన న్యాయం చేయాలని కోరారు.

వాహనాల తనిఖీ

మహదేవపూర్ : మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై స్థానికులు పోలీస్‌లు వాహనాల తనిఖీలు చేపట్టారు. వరుస ఎన్‌కౌంటర్ల నేపథ్యంతో పాటు మావోయిస్టులకు డబ్బులు సరఫరా చేస్తూ పట్టుబడిన వ్యక్తుల సమాచారంతో పోలీస్‌లు అప్రమత్తయ్యారు. ఈ నేపథ్యంలో వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నట్లు రెండో ఎస్సై భవానిసేన్ తెలిపారు.

కాటారం: మండలంలోని మద్దులపల్లి వద్ద జాతీయ రహదారిపై బుధవారం పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా పరిశీలించి ధృవీకరణపత్రాలు చూశారు. తనిఖీల్లో ఎస్సై–2 థామస్‌రెడ్డితో పాటు సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

20 లీటర్ల గుడుంబా పట్టివేత

మహదేవపూర్: మండలంలోని కుదురుపల్లి క్రాస్‌రోడ్డు వద్ద సుమారు 20 లీటర్ల గుడుంబాను స్థానిక పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై రాజకుమార్ తెలిపిన వివరాలు ప్రకారం.. గంగారం గ్రామానికి చెందిన లావుద్య లక్ష్మి కుదురుపల్లికి గుడుంబాను తరలిస్తున్న క్రమంలో కుదురుపల్లి క్రాస్‌రోడ్డు వద్ద పోలీస్‌లు తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. దీంతో లక్ష్మి వద్ద 20 లీటర్ల గుడుంబా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

సదరం క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

టేకుమట్ల : ఈ నెల 22న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సదరం క్యాంపును టేకుమట్ల, రేగొండ మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవోలు అనిత, సురేందర్ బుధవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఆర్థోపెడిక్ విభాగానికి సంబంధించిన వారి జాబితాను మండల పరిషత్ కార్యాలయాల్లో నోటీస్ బోర్డుపై ఏర్పాటు చేశారన్నారు. జాబితాల్లో ఉన్న వారు జిల్లా కేంద్రంలో నిర్వహించే సదరం క్యాంప్‌కు హాజరై సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా శంకర్‌నాయక్

మహాముత్తారం: మహాముత్తారం ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా కాటారం ఎంపీడీఓ శంకర్‌నాయక్‌ను నియమించినట్లు బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇక్కడ పని చేస్తున్న ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు సెలవుపై వెళ్లడంతో జిల్లా అధికారులు శంకర్‌నాయక్‌ను ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా నియమించారు. దీంతో ఆయన పదవి బాధ్యతలు చేపట్టారు.

చికిత్స పొందుతున్న గృహిణి మృతి



టేకుమట్ల: చికిత్స పొందుతూ గృహిణి రాచపెల్లి సంధ్య(30) మృతి చెందిన సంఘటన మండలంలోని దుబ్యాలలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. దుబ్యాల గ్రామానికి చెందిన గసిగంటి కొమురయ్య–సునీత దంపతుల కుమార్తె సంధ్యను 2020లో కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం నల్లనిరామయ్యపల్లికి చెందిన రాచపెల్లి సతీష్‌తో వివాహం జరిపించారు. కాగా గత కొన్ని రోజులుగా మతిస్థిమితం కోల్పోయి ప్రవర్తిస్తుందని తెలిపారు. ఇటీవలే తన భర్త సతీష్ సంధ్య తల్లిగారింటికి తీసుకురాగా మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో సూపర్ వాస్మోల్ ఆయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆమెను చిట్యాల సివిల్ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. బుధవారం మృతురాలి తండ్రి కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు. మృతురాలికి బాబు ఉన్నాడు.

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు

- వైద్యసిబ్బందితో పాదయాత్ర
- రోడ్లను శుభ్రం చేసి పిచ్చిమొక్కలను తొలగించిన గ్రామపంచాయతీ సిబ్బంది



మల్హర్ : పాదయాత్ర నిర్వహిస్తున్న పంచాయతీ, వైద్య సిబ్బంది

మల్హర్: ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య ప్రణాళికలో భాగంగా మండలంలోని వల్లెకుంటలో పంచాయతీ సిబ్బంది బుధవారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో ఆశా వర్కర్, అంగన్‌వాడీ టీచర్, వైద్య సిబ్బందితో కలిసి పాదయాత్ర నిర్వహించి పనులను గుర్తించారు. ఈ మేరకు పంచాయతీ సిబ్బంది రోడ్లను శుభ్రం చేసి, రోడ్లుకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను, పొదలను తొలగించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామంలోని రోడ్లు శుభ్రంగా ఉండాలి

ఏటూరునాగారం: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామంలో అన్ని రోడ్లను శుభ్రం చేసి పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని స్థానిక సర్పంచ్ ఈసం రామ్మూర్తి అన్నారు. బుధవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య అవగాహన ర్యాలీని చేపట్టారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ఈనెల 17 నుంచి 23 వరకు గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టడం జరుగుతుందన్నారు. వారం రోజుల పాటు జరిగేఈ కార్యక్రమాలకు ప్రజలు, యువకులు, మహిళలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్, వార్డు సభ్యుడు నాగసాగర్, ఫీల్డ్ అసిస్టెంట్ సాంబశివరావు, జూనియర్ అసిస్టెంట్ రవీందర్, పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలి

కాటారం: ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గ్రామాల్లో పారిశుద్ధ్య పనుల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత పంచాయతీ కార్యదర్శి, సిబ్బందికి సూచించారు. మండలం నస్తూర్‌పల్లి గ్రామంలో బుధవారం డీపీఓ పర్యటించారు. అభివృద్ధి, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. హైవే ప్లాంటేషన్, గ్రామంలోని రహదారులకు ఇరువైపుల మొక్కల పెంపకం తదితర అంశాలపై ఆరా తీశారు. పంచాయితీ రికార్డులను తనిఖీ చేశారు. నిబంధనలకు అనుగుణంగా గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. డీపీఓ వెంట పంచాయితీ కార్యదర్శి, సిబ్బంది ఉన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని గ్రామపంచాయతీల్లో బుధవారం నుంచి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. వారం పాటు గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు, కాలనీల్లో నెలకొన్న సమస్యలపై అధికారులు పర్యవేక్షించనున్నారు. కార్యదర్శులు, ఐకేపీ సీసీ, అంగన్‌వాడీ టీచర్లు వాడల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు ఉమాదేవి, కరుణాకర్, రజిత, రాకేశ్, ఐకేపీ సీసీ స్వర్ణలత, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ఏటూరునాగారం : ర్యాలీ నిర్వహిస్తున్న సర్పంచ్, జీపీ సిబ్బంది

స్పెషల్ శానిటేషన్‌పై సమావేశం

మహాముత్తారం: మండలంలో నిర్వహించే ప్రత్యేక పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలని మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రావు అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్ అధ్యక్షతన స్పెషల్ శానిటేషన్‌పై సమావేశం నిర్వహించారు. అనంతరం వారికి పలు రకాల పనులపై సూచనలు సలహాలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ శ్రీనివాస్‌రావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



కాటారం : పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న డీపీఓ ఆశాలత



సమస్యలను తెలుసుకుంటున్న పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, సిబ్బంది



మహాముత్తారం: సమావేశంలో మాట్లాడుతున్న మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రావు

ఆర్డినరీ బస్సులకు ఎక్స్‌ప్రెస్ బోర్డులు



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: ఆర్డినరీ బస్సులకు ఎక్స్‌ప్రెస్ బోర్డులు తగిలించి ఎక్స్‌ప్రెస్ చార్జీలు వసూలు చేయడం సరికాదని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పసునూటి రాజేందర్ ఆరోపించారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ మాట్లాడుతూ జిల్లాలోని ఏకైక బస్ డిపోలో ఉన్ 'పల్లె వెలుగు బస్సులు ఆనాడు కాంగ్రెస్స్ ప్రభుత్వ హయాంలో పేద ప్రజలకు తక్కువ చార్జీలతో నడిపిస్తే. నేడు బీఆర్ఎస్ అధిక చార్జీలు పెంచి పేదలను దోచుకుంటున్నారన్నారు. ఈ విషయంపై పై అధికారులకు పిర్యాదు చేస్తామన్నారు. బస్టాండ్‌లో ప్రయాణికులకు సరైన వసతులు కల్పించాలని, అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రయాణికులకు బస్ సెల్టర్ సౌకర్యం కల్పించాలన్నారు. జిల్లా కేంద్రం నుంచి హన్మకొండకు ఏసీ బస్సులు ఎక్కువగా నడిపించాలి. కార్యక్రమంలో భూపాలపల్లిఅర్బన్ అధ్యక్షుడు దేవన్, రూరల్ అధ్యక్షుడు రామచంద్రయ్య, నాయకులు అంబాల శ్రీనివాస్, మధుకర్ రెడ్డి, రాజేష్, కాగితోజు రమణాచారి, రాజిరెడ్డి, పిప్పాల రాజేందర్, రాములు నాయక్,సమ్మయ్య, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకపోడు కులస్తులు

చిట్యాల: మండలంలోని నైన్‌పాక గ్రామానికి నాయకపోడు కులస్తులకు సర్వే నంబర్ 257లో ఇంటి స్థలాలు కేటాయించాలని కోరుతూ తహసీల్దార్‌కు సమన్ కు బుధవారం వినతిపత్రం అందజేశారు. మా గ్రామంలో 70 మంది నిరుపేదలం కలిగి ఉన్నామని పేర్కొన్నారు. గతంలో రైతువేదిక ఎదురుగా ఉన్న పురాతన కోనేరు స్థలం ముందు ఉన్న ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్నాము. అప్పుడు అప్పటి పెద్ద మనుషులు మమ్ముల్ని కోనేరు స్థలంతో పాటు పాఠశాల ఉందని అక్కడి నుండి వెళ్లగొట్టారు. అప్పటి నుండి మాకు గుంట భూమి లేక అనేక అవస్థలు పడుతున్నామని ప్రభుత్వ భూమిలో మాకు ఇండ్ల స్థలం కేటాయించాలని వారు వేడుకున్నారు. ఈ విషయం పై స్పందించి తహసీల్దార్ సుమన్ మూడు నెలలలో మీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. అలాగే సర్వేనంబర్ 442, 524లో మాకు కేటాయించిన పట్టాలు ఇచ్చి ఏళ్లు గడుస్తున్న మాకు ఇప్పటికీ భూమి చూపించలేదన్నారు. కార్యక్రమంలో నాయకపోడు కులస్తులు పెరుక చంద్రమౌళి, దేవర రమ, జంబుల రామదాసు, జంగ సహదేవ్, పెరుమాండ్ల సమ్మక్క, మల్లరం సమ్మక్క, జంబుల వినోద, దేవర లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు పార్టీ అండ



బాధిత కుటుంబ సభ్యుడికి చెక్కు అందజేస్తున్న సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్: కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందని, టీపీసీసీ సభ్యుడు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. పార్టీ క్రియాశీల సభ్యత్వం కలిగి ఉన్న కమలాపూర్‌కు చెందిన తాళ్లపల్లి సారయ్య ప్రమాదవశాత్తు ఇటీవల చనిపోగా, వారి కుటుంబ సభ్యులకు బుధవారం సత్యనారాయణరావు బీమా చెక్కు అందించారు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకొన్న ప్రతి కార్యకర్తకు అండగా పార్టీ ఉంటుందన్నారు. సభ్యత్వ నమోదు చేసుకున్న కార్యకర్తలకు రూ.2లక్షల ప్రమాద బీమా చెక్కులతో ఆయా కుటుంబాలకు భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంకరి రామచంద్రయ్య, నాయకులు తోట సంతోష్, అంబాల శ్రీనివాస్, స్వామి, రమేష్,తోట రంజిత్, తదితరులు ఉన్నారు.

తాడిచర్లలో క్రికెట్ పోటీలు



పోటీల్లో గెలుపొందిన విజేతలతో నాయకులు

మల్హర్: మండలంలోని తాడిచర్లలో టీసీఎల్4 క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు నాయకులు బుధవారం బహుమతులను ప్రదానం చేశారు. ఈ క్రికెట్‌లో పోటీల్లో ఆరు జట్లు పాల్గొనగా మొదటి స్థానంలో కోట రవి ఫాన్స్ టీం ప్రథమ స్థానంలో నిల్వగా, ద్వితీయ స్థానంలో రామిడి రవి ఫాన్స్ గెలుపొందింది. ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు ఉప సర్పంచ్ ఇందారపు చంద్రయ్య రూ. 10వేలు, ద్వితీయ స్థానంలోని జట్టుకు మల్లేశ్‌కు రూ.5వేలు అందజేశారు.కార్యక్రమంలో సర్పంచ్ సుంకరి సత్యనారయణ, ఎంపీటీసీ రావుల కల్పన మొగిళి, ఉప సర్పంచ్ ఇందారపు చంద్రయ్య, బీఆర్ఎస్ నాయకులు కోట రవి, బండి రాజయ్య, రామిడి గట్టయ్య పాల్గొన్నారు.

కాళేశ్వరంలో చోరీ

కాళేశ్వరం : మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. ముమ్మడి రమేష్ ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లాళ్లాడు. గుర్తు తెలియని దొంగలు రాత్రి తాళం పగులగొట్టి ఇంట్లో ఉన్న రూ. 20వేల నగదు, 5 తులాల వెండి ఆభరణాలు చోరీ చేసినట్లు బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశాడు. ఎస్సై లక్ష్మణ్‌రావు, పోలీసు సిబ్బందితో వచ్చి ఇంటిని పరిశీలించారు. ఫింగర్ ప్రింట్లను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు.

ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాలి



వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎస్సై ఎండీ.షాఖాన్

చిట్యాల: ప్రతి వాహనదారుడు హెల్మెట్‌తో పాటు లైసెన్స్ కలిగి ఉండాలని ఎస్సై ఎండీ. షాఖాన్ అన్నారు. బుధవారం మండలంలోని చల్లగరిగ శివారులో పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేపట్టారు. మండలంలో వాహనాలకు నంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్నాయనే సమాచారం మేరకు వాటిపై ఆరా తీశారు. అలాంటి వారు ఎవరు బయట తిరుగరాదని పేర్కొన్నారు. మండలంలో కొత్త వ్యక్తులు కనబడితే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. 15 మందికి నంబర్ ప్లేట్స్, లైసెన్స్, ఇన్సూరెన్స్, హెల్మెట్ లేని వాహనాలకు జరిమానా వేసినట్లు తెలిపారు. అలాగే డ్రంకెన్ డ్రైవ్‌లో ఒకరిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది లాల్‌సింగ్, లింగన్న, అస్లాంజాని, తదితరులు ఉన్నారు.

పోటీల్లో గెలుపోటములు సహజం



చిట్యాల : విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి



మొగుళ్లపల్లి: విజేతలకు బహుమతులు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



గణపురం : క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీపీ యార సుజాత

టేకుమట్ల: ప్రతీ ఆటలో గెలుపోటములు సహజమని ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం సీఎం కప్ క్రీడల ముగింపు కార్యక్రమాన్ని మండలంలోని వెలిశాల ఉన్నత పాఠశాలలో సర్పంచ్ చింతలపెల్లి విజయాస్వామిరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రన్నింగ్, కబడ్డీ, ఖోఖోలో గెలుపొందిన క్రీడాకారులకు మెమొంటోతో పాటు, ప్రశంసా పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రంగారావు, ఎస్సై చల్ల రాజు, ఎంపీఓ సురేష్, ఎంఈఓ రఘుపతి, సర్పంచ్, ఎంపీటీసీలు అడగాని రామారావు, నామని రాజేందర్, పాలాల సరోత్తంరెడ్డి, చదువు మధుర, ఆది రఘు, పెరుమాండ్ల మొగిళి, ఏనుగు లచ్చిరెడ్డి, మిట్టపెల్లి చంద్రన్న, మండల కోఆప్షన్ సభ్యుడు అప్జల్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

రేగొండలో...

రేగొండలో నిర్వహించిన సీఎం కప్ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు షీల్డ్‌తో పాటు, ప్రశంసా పత్రాలను అందించారు.కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శామ్యూల్, ఎంపీడీఓ సురేందర్, తహసీల్దార్, షరీఫ్ మొహినొద్దిన్, ఎంపీపీ పున్నం లక్ష్మి, జెడ్పీటీసీ సాయిని విజయ, ఎంపీఓ గడ్డం రాంప్రసాద్‌రావు, సర్పంచ్, ఎంపీటీసీలు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీసేందుకే క్రీడలు

చిట్యాల: క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకే క్రీడలు నిర్వహించినట్లు జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్, జిల్లా ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన సీఎం కప్ క్రీడలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా క్రీడల్లో ఆమె పాల్గొని విజేతలకు ఎంపీపీ దావు వినోద, జెడ్పీటీసీ గొర్రె సాగర్‌తో కలిసి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ప్రదర్శించినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వి.రామయ్య, ఎంపీఓ రామకృష్ణ, ఎంపీటీసీ కట్కూరి పద్మనరేందర్, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.



మహాముత్తారం: క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేస్తున్న అధికారులు

గణపురం : మండలంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2023 మండలస్థాయి క్రీడలు బుధవారంతో ముగిశాయి. ముగింపు సమావేశానికి ఎంపీపీ కావటి రజిత అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా డీఆర్‌డీఓ పురుషోత్తం హాజరై గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను ప్రదానం చేశారు. క్రీడాకారులకు చెల్పూరు సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు రూ.5000, తహసీల్దార్ సతీష్‌కుమార్ రూ.4000, అప్పయ్యపల్లి సర్పంచ్ ఐలోని శశిరేఖరాంచంద్రా రెడ్డి రూ.2000 నగదు ప్రోత్సాహం బహుమతులుగా అందించారు. కార్యక్రమంలో ఎస్ఐ మ్యాక అభినవ్, ఎంపీడీఓ అరుందతి, ఎంఈఓ సురేందర్, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్‌తో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

విజేతలకు నగదు ప్రోత్సాహం

కాటారం: సీఎం కప్ 2023లో భాగంగా మండల కేంద్రంలో ఈ నెల 15,16 తేదీల్లో నిర్వహించిన క్రీడాపోటీల్లో గెలుపొందిన విజేతలకు జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణిరాకేశ్ ప్రకటించిన నగదు ప్రోత్సాహాన్ని బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శంకర్‌నాయక్ అందజేశారు. వాలీబాల్, కబాడ్డీ, ఖోఖో విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన జట్లకు రూ.3వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్లకు రూ.2వేల చొప్పున నగదు ప్రోత్సాహం అందజేసి అభినందించారు.

కార్యక్రమంలో పీడీ సిరంగి రమేశ్, శ్రీనివాస్, పీటీడి రాజేశ్వరీ, రాధ, చందు, అజయ్, వెంకటేశ్, రాజు, శ్రీధర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: క్రీడలు శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసంతో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఎంపీపీ యార సుజాత, జెడ్పీటీసీ జోరుక సదయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సీఎం కప్ 2023 కార్యక్రమంలో భాగంగా మూడో రోజులుగా క్రీడాపోటీలను నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి వారితో పాటు స్థానిక ఎస్సై జాడి శ్రీధర్ హాజరై క్రీడల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిభ గల యువతీ, యువకులను వెలుగులోకి తీసుకువచ్చి క్రీడల్లో రాణించి..పుట్టిన ఊరికి..కన్న తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తెచ్చే విధంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మోటే ధర్మారావు, మండల ప్రత్యేక అధికారి సునిత, తహసీల్దార్ సమ్మయ్య, ఎంపీడీఓ కృష్ణవేణి, ఎంపీఓ వినోద్‌కుమార్, పిడిసిల్ల ఎంపీటీసీ దండ వెంకటేశ్వర్‌రెడ్డి , సర్పంచ్‌లు జోరుక ప్రేమలత, నైనకంటి ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

మహదేవపూర్ : స్థానిక జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల ఆవరణలో రెండు రోజుల నుంచి జరుగుతున్న సీఎం కప్ క్రీడలు బుధవారం ముగిశాయి. విజేతలకు ఎంపీపీ రాణిబాయి బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అరుణ, సర్పంచ్ శ్రీపతి బాబు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహాముత్తారం: మండల కేంద్రంలో మూడు రోజులుగా ప్రభుత్వం సీఎం కప్ క్రీడలను నిర్వహించగా బుధవారం క్రీడలు ముగియడంతో విజేతలకు అధికారులు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్‌రావు, తహసీల్దార్ శ్రీనివాస్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శంకర్‌నాయక్, ఎస్సై సుధాకర్, ఎంపీఓ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



టేకుమట్ల : వెలిశాలలో....



రేగొండలో..



కాటారం : నగదు అందజేస్తున్న ఎంపీడీఓ

ఆలయ నిర్మాణానికి భూమి పూజ



అభిషేకం చేస్తున్న నాయకులు

మల్హర్: మండలంలోని మల్లెంపల్లిలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ జనుల హక్కుల గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎరుకొండ సంపత్, తిరుపతి, తాళ్లపల్లి సదానందం, సురేందర్, రవి, రఘు, శ్రీనివాస్, శ్రీను, రవి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.